వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 22 మే 2023

## పెనుగాలి ప్రమాదంలో వ్యక్తి మృతి

గోపవరం,మే 21 ప్రభాతవార్త;



మండలంలోని శ్రీనివాసపురం వద్ద ఆదివారం తీవ్రమైన పెనుగాలులు ఏర్పడ్డాయి. ఈ సంఘటనలో బేతాయి పల్లెకు చెందిన వెంకటసుబ్బయ్య (50) అనే వ్యక్తి మృతి చెందాడు.పెను గాలులతో కూడిన కొద్ది పాటి వర్షం పడింది,ఈ మేరకు వెంకటసుబ్బయ్య రోడ్డు ప్రక్కనే ఉన్న రేకుల షెడ్‌లోకి వెళ్లాడు.ఆ రేకుల షెడ్ పైనే పెనుగాలి ప్రభావం తీవ్రరూపం దాల్చింది. పైకి లేసిన రేకుల షెడ్ ఒక్కసారిగా వెంకట సబ్బయ్య పైన పడింది. ఈ సంఘటనలో వెంకటసుబ్బయ్య అక్కడి కక్కడే మృతి చెందాడు.ఈ మేరకు ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారు.

## లక్ష్యం కొరకు నిరంతర సాధన చేయాలి

### డాక్టర్ వలూరు బ్రహ్మయ్య

వైవీయూ మే 21, ప్రభాతవార్త



విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతర సాధన చేయాల్సిన అవసరం ఉందని జిల్లా బీసీ సంక్షేమాధికారి డాక్టర్ వలూరు బ్రహ్మయ్య అన్నారు. ఆదివారం దూదేకుల సంక్షేమ భవన్‌లో 2022-23 విద్యా సంవత్సరానికి పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఎపి రాష్ట్ర నూర్‌బాష, దూదేకుల, ముస్లిమ్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గుటూరు రాజా ఆధ్వర్యంలో అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్రహ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో కేవలం 15 సంవత్సరాలు కష్టపడితే 60 సంవత్సరాలు సంతోషంగా ఉండవచ్చన్నారు. ఈ విషయానిన ప్రతి విద్యార్థి తెలుసుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హుసేని, ఓబులేసు, చెన్నకేశవులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలు... అపార నష్టం



- ఈదురు గాలుల బీభత్సం..
- ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వడగళ్ల వర్షం
- కూలిన రేకుల షెడ్లు, నేల రాలిన మామిడి కాయలు
- పలువురికి తీవ్ర గాయాలు





లక్కిరెడ్డిపల్లె, మే 21, ప్రభాతవార్త:

అకాల వర్షాలు రైతన్నకు అపార నష్టాన్ని మిగిల్చాయి. ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి, ఈదురు గాలులు తోడవడంతో మండలం లోని పలు ప్రాంతాల్లో రేకుల షెడ్లు కుప్పకూలిపోయాయి. దీంతో మండలంలోని సిద్ధకవాండ్లపల్లెకు చెందిన బీబీ అనే మహిళ ఇంట్లో ఉండే సమయంలో చెట్టు కూలిపోయి ఇంటిపై పడడంతో తీవ్ర గాయాలు కాగా వారిని స్థానికులు లక్కిరెడ్డి పల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెనుగాలుల బీభత్సానికి మండలంలోని మామిడి రైతు పంట చేతికందే సమయంలో కుదేలైపోయారు. పక్వానికి వచ్చిన మామిడి పంట కాస్త నేల రాలిపోగా మామిడి రైతులు, గగ్గోలు పెడుతున్నారు. మార్కెట్‌లో నేలరాలిన మామిడి కాయలకు ధరలు లేకపోవడంతో రైతన్నకు గోరు చుట్టుపై రోకటి పోటు అన్న చందంగా మారింది. ప్రతి సంవత్సరం మామిడి పంట పక్వానికి వచ్చే సమయంలో ఈదురు గాలులకు మామిడి కాయలు రాలిపోతూనే ఉన్నాయని ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పలువురు రైతులు వాపోతున్నారు. ఉద్యాన పంటలైన టమోటాతో పాటు పూల సాగు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. పలు గ్రామాల్లో విద్యుత్తు స్తంభాలు నేలకొరిగి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# మామిడి.... తగ్గిన దిగుబడి...!

## ధరల పతనంతో కర్షకుల కన్నీరు...!!







రాయచోటి మే 21, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలోని రాయచోటి రాజంపేట రైల్వే కోడూరు మదనపల్లె నియోజకవర్గాల్లోని మామిడి రైతులకు కాలం కలిసి రాలేదు. ప్రతికూల వాతావరణంతో పూత కాస్త ఆలస్యమైంది తెగుళ్ల పంజా విసిరాయి ప్రకృతి ప్రకోపంతో రైతుల ఆశలు నేలరాలాయి అకాల వర్షం గాలి ఉగ్రరూపంతో బీభత్సం సృష్టించడంతో ఖర్చులకు కోలుకోలేని గాయం తగిలింది మరోవైపు మార్కెట్లోనూ ధరలు పతనముతో ఎవర్ని కదిపినా రైతుల కంట కన్నీరు ఊబికి వస్తుంది రైతుకు దెబ్బ మీద దెబ్బ తగిలింది మామిడి రైతుకు తీవ్ర నష్టాలు ఎదురవుతున్నాయి అన్నమయ్య జిల్లాలో మామిడి పంటను 30,661 మంది రైతులు 78,300 ఎకరాల్లో సాగు చేశారు వాతావరణ మార్పులు పురుగులు తెగుళ్ల ఆశించడంతో సింహభాగం రాలిపోయింది పూత పిందె దశలో వర్షం కొరవడంతో తెగుళ్ల పురుగులు సోకడంతో రాలడం ఎక్కువగా జరిగింది కోత దశలో సుడిగాలి దెబ్బతీసింది చేతికందాల్సిన కాయలు పలుచోట్ల రాలిపోవడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి కొన్ని ప్రాంతాల్లో కాయలపై మంగు ఏర్పడటమే కాకుండా పిండి నల్లి తోడైంది సమగ్ర సస్యరక్షణకు రైతులు వేలు ఖర్చు చేసిన ఆశించిన ఫలితం శూన్యం

### ధరలు చూస్తే నిరాశే

ప్రస్తుతం మార్కెట్లో మామిడి ధరలను చూస్తే నిరాశ మిగులు తుందని రైతులు వాపోతున్నారు తొలుత ధరలు బాగా ఉన్నప్పటికీ రాను రాను తగ్గుముఖం పట్టడంతో రైతులు కలత చెందుతున్నారు బేనీషా టన్ను ధర 30000 రూపాయలు బెంగళూరు 15000 పులిహోర పదహారువేలు రుమాని 13000 లోపు ధర పలుకుతుంది ఈసారి మంచి ధరలు బాగుంటాయని అన్నదాతలు పెట్టుకున్న ఆశలు అడియాశలు అయ్యాయి.

## ఈదురు గాలులతో పడిన కరెంటుపోలు, చెట్లు

### అప్రమత్తమమైన ఉద్యోగులు .....చెట్లు తొలగించిన పోలీసులు



నందలూరు, మే 21 ప్రభాతవార్త

నందలూరు మండలంలో ఆదివారం సాయంత్రం వీచిన భారీ ఈదురుగాలులకు, వర్షానికి కన్యకచెరువుపై ఉన్న హైవే రహదారిలో సాయిబాబా గుడివద్ద చెట్లు రోడ్డుకు అడ్డంగా పడడంతో అప్రమత్తమైన ఎఎస్ఐ శంకర్‌నాయక్ వారి సిబ్బందితో అక్కడ పడిఉన్న చెట్లను తొలగించడం జరిగింది. హైవే రహదారిపై వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడడంతో ప్రయాణికులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే కరెంటు స్తంభాలు చెరువు సమీపంలో పడిపోవడం వల్ల వెంటనే స్పందించిన లైన్‌మెన్ కిరణ్ ఆధ్వర్యంలో అతని అసిస్టెంట్ బబ్లుతో వెళ్లి అక్కడ పడిపోయిన కరెంటుపోల్‌ను సరిచేయడంతో మండల ప్రజలు ఉద్యోగుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.



# రైతు సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

## రైతు భరోసా కేంద్ర నూతన భవన ప్రారంభోత్సవంలో ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి మే 21, ప్రభాతవార్త

రైతు సంక్షేమమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రామాపురం మండలం కుమ్మరపల్లె పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో గ్రామ వైఎస్ఆర్ రైతుభరోసా కేంద్ర నూతన భవన ప్రారంభంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ రైతు సంక్షేమానికి కృషి చేసి రైతు పక్షపాతిగా ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. వారి తనయుడు సీఎం జగన్ అదే బాటలో నడుస్తూ రైతుల సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రా లను ఏర్పాటు చేశారని, అవి రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా ఉప యోగపడు తున్నాయన్నారు. ప్రతి పంటనూ రైతులు ఈ క్రాపింగ్ చేయించు కోవా లన్నారు. రైతు భరోసా కేంద్రాలలో రైతులు పండించిన పంటలును ప్రభు త్వమే కొనుగోలు చేస్తోందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కూడా కల్పిం చిందన్నారు.కృష్ణా జలాలతో ప్రతి చెరువును నింపి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలును సశ్యశ్యామలం చేయడమే తన ధ్యేయమన్నారు. వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన గ్రామసచివాలయ వ్యవస్థ, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది రైతులకు ఎల్లవేళలా ఉండి సేవలు అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ,మండల కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి, జెడ్ పిటిసి మాసన వెంకట రమణ, మార్కెట్ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి(బాబు), బాబు,మాజీ సర్పంచ్ లు రామ్ బసిరెడ్డి, అమరనాథ రెడ్డి, రంగారెడ్డి,సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, చలమా రెడ్డి,సర్పంచ్ వెంకట రెడ్డి, రామాంజులు, ఆంజనేయులు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు జయరామి రెడ్డి,రాజారెడ్డి, గురుమూర్తి, సుబ్బారాయుడు, వెంకటరమణ, వెంకటరమణ, చంద్ర, యువ జన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, రాముడెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జెడ్‌హెచ్‌డీసీ భూముల్లో గోల్‌మాల్



ఓబులవారిపల్లె, మే 21, ప్రభాతవార్త:

- సర్వేలలో నివ్వెరపోయే నిజాలు
- రికార్డుల్లో ఒకరు.. ఆక్రమణల్లో రైతులు
- అర్హులకు న్యాయం చేయాలంటున్న బాధిత రైతులు
- క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామంటున్న రెవెన్యూ అధికారులు

ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు, లింగిరెడ్డిపల్లె పంచాయతీల్లో ఉన్న జెడ్‌హెచ్‌డీసీ భూముల సర్వేలలో గోల్‌మాల్‌గా రికార్డులు ఉన్నాయని ప్రచారం జోరుగా సాగుతోంది. భూ రికార్డుల్లో ఒక రైతు, భూ ఆక్రమణలు చేసి అనుభవిస్తున్న కొందరు రైతులున్నారని ఈ సర్వేలో నెవ్వెరపోతున్న నిజాలు బయట పడుతున్నట్లు సర్వే అధికారులు అంటున్నారు. ఏది ఏమైనా కొన్ని సంవత్సరాల క్రితం కొందరి రెవెన్యూ అధికారులు కొంత మంది బంధువులు, మినామీల పేర్లతో రికార్డులు సృష్టించుకొని అర్హుల రికార్డులు తారు మారు చేశా రనే ఆరోపణలు లేకపోలేదు. అర్హులైన భూ రైతులు కొంత మంది రెడ్డిపల్లె, కుర్ల కుంట, కోడూరు, నందలూరు, వై.కోట, పెద్దఓరంపాడు తదితర ప్రాంతాల్లో ఉండడంతో వారి భూములు ఎక్కడున్నవి తెలియక పోవ డంతో కొందరు రైతులు డీ ఫారాలు కాలిపోవడంతో వారికి అవగాహన లేక ఏ సర్వే నెంబర్ అని రెవెన్యూ అధికారులు చెప్పలేక రైతులు భూములను పోగొట్టు కున్నామంటు న్నారు. కలెక్టర్ పేరు మీద ప్రతి ఒక్కరికి 2 ఎకరాల నుంచి 4 ఎకరాల వరకు డి ఫారం ఇవ్వడం అందులో అడంగల్, రికార్డుల్లో రాయడం సంవత్సరానికి ఒక సారి కలెక్టర్ కార్యాలయంలో రెన్యువల్ చేయించుకోవడం అన్నీ తెలిసిన కొంత మంది భూములను యథేచ్ఛగా అనుభవిస్తూ ఫల సాయం పొందుతున్నారు. మరికొందరు రైతులు భూములు ఎక్కడున్నవి తెలియక మా భూములు ఇప్పించం దని గతంలో పలుమార్లు రెవెన్యూ, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు ఇచ్చినా వాటికి జవాబు లేదని విమర్శిస్తున్నారు. ఇటీ వల భూములపైకి వెళ్లి 4 టీముల ద్వారా నిక్కచ్చిగా నిష్పక్షపాతంగా భూ రికా ర్డుల ప్రకారం అనుభవంలో ఎవరున్నారు వారి రికార్డుల గురించి క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు పంపాలని జిల్లా కలెక్టర్ గిరీష ఆదేశాల మేరకు తహసీల్దార్ పీర్‌మున్నీ అధికారులకు ఆదేశా లిచ్చినట్లు తెలిసింది. ఇప్పటికైనా అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుం దని ఆశిస్తున్నట్లు రైతులు కోరుతున్నారు.

# మైనర్ బాలికపై దాడి చేసిన ఉన్మాదిని హత్యచేసిన గ్రామస్తులు



గుర్రంకొండ, మే 21, ప్రభాతవార్త

- భార్యను హత్యచేసిన ఘటనలో 13 ఏళ్ళ జైలుశిక్ష
- వచ్చిన మూడు సంవత్సరాలకే మళ్ళీ బాలికపై దాడి

బాలికపై దాడిచేసిన ఉన్మాదిని గ్రామస్థులు హత్యచేసిన సంఘటన మండ లం లోని టి.పసలవాండ్లపల్లిగ్రామం ఉదారవాండ్లపల్లి ఎగువ హరిజనవాడలో ఆదివారం ఉదయం చోటు చేసుకొంది. ఎగువ హరిజనవాడకు చెందిన ఉత్తన్న గతంలో భార్యను హత్యచేసిన ఘటనలో 13 ఏళ్ళ జైలు జీవితం అనుభవిం చాడు. విడుదలైన మూడు సంవత్సరాలకే ఉదారవాండ్లపల్లికి చెందిన మైనర్ బాలిక మహేశ్వరిపై దాడి చేసి చెవి కోసి తలపై గాయపరిచాడు. గ్రామస్థుల కధనం మేరకూ వివరాలు ఇలా వున్నాయి. ఉదారవాండ్లపల్లికి చెందిన అక్కులప్ప కు ఎగువ హరిజనవాడకు సమీపంలో కొంత భూమి వుంది. అయితే ఆ భూమికి దారి లేకుండా ఈ ఉత్తన్నతోపాటు మరో ఇద్దరు దారి లేకుండా సమస్యను సృష్టి స్తూ ఆటంకాలు కలిగిస్తుండేవాడు. అయితే వి.మహేశ్వరి తాత చలపతి గత నెల కిందట ఇదే గ్రామస్థుల దాడిలో మృతిచెందిన ఉత్తన్నపై గుర్రంకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేశాడు. ఎగువ హరిజనవాడకు సమీపంలో అక్కులప్పకు వున్న భూమిలో కూతురు వి. మహేశ్వరి పశువులను మేపు తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఉత్తన్న మహేశ్వరిపై కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు సుమారు 150 మందికి పైగా వచ్చి ఉత్తన్న (47)ను హతమార్చారు. ఉత్తన్నపై పోలీస్‌స్టేషన్‌లో చాలా కేసులు వున్నట్లు తెలిసింది. తీవ్రంగా గాయపడ్డ మహేశ్వరిని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకోసం తిరుపతికి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేసి అక్కులప్ప కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు కోరారు.

# అవినీతి తప్ప అభివృద్ధి ఏదీ?

దువ్వూరు, మే 21, ప్రభాతవార్త:

వైకాపా పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి లేదని మైదుకూరు టీడీపీ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడిండ్లపల్లె గ్రామ పంచా యతీ మాజీ సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి, మరో ఐదు కుటుంబాలు పుట్టా సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని ప్రస్తుత పాలనలో అభి వృద్ధి లేదన్నారు. కేవలం బటన్ నొక్కడం తప్ప ఏమీ లేదని తెలిపారు. రాబోయే ఎన్ని కల్లో తెదేపాను గెలిపించాలన్నారు. కానగూడూరులో జరిగిన పెద్దమ్మ, చిన్నమ్మ తల్లి జాతరలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పోరెడ్డి



వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు సంజీవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల ప్రజలకు శ్మశానవాటిక సమస్య తీరుస్తా

## ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, మే 21 ప్రభాతవార్త

మండలంలోని కొండ్లోపల్లె, ఊటుకూరు హరిజనవాడ, వడ్డిపల్లె గ్రామస్తు లకు స్మశానవాటిక సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మేడా మల్లి కార్జునరెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం 3 గ్రామాలకు చెందిన ప్రజలు స్థానిక పార్టీ నాయకులు ఎమ్మెల్యే నివాసానికి వచ్చి కలిశారు. సమస్యను వివరిం చారు. పట్టా భూములు కలిగిన రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్థానిక విఆర్ఓ కు సూచించారు. పట్టా భూములను ఇతరులు ఆక్రమించినా ఉపేక్షించ వద్దని పేర్కొన్నారు. శ్మశానవాటిక సమస్యపై సబ్‌కలెక్టర్‌కు తెలియజేస్తామని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పృద్వీపరెడ్డి, ఎంపి టిసి శేఖర్‌రాజు, మాజీ ఎంపిటిసి ఈనాడు శ్రీనివాసులు రాజు, నాగేశ్వరరావు, రాజేష్‌రెడ్డి, నాగా శేఖర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, మాధవరాజు, సుబ్బరాజు పాల్గొన్నారు.



మరోసారి అధికారమిస్తే పూర్తి స్థాయిలో అభివృద్ధి
ఎమ్మెల్యే రాచమల్లు IIలో

టెక్నాలజీ సృష్టికర్త రాజీవ్ గాంధీ
కాంగ్రెస్ నాయకులు IIలో

పాలిసెట్ ఫలితాల్లో జెవివి విద్యార్థుల ప్రభంజనం IIలో

లోకేష్‌ది పెయిడ్ పాదయాత్ర :
వైసిపి కౌన్సిలర్ IIలో

## వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో భారత్ పెట్రోల్ బంక్ ప్రారంభం

వీరబల్లి మే 21, ప్రభాతవార్త



స్థానిక మండల వైసీపీ నాయకులైన గాలివీటి వీరనాగిరెడ్డి, గాలివీటి. ధర్మ రెడ్డి, గాలివీటి. వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండ ల కేంద్ర సమీపంలో భారత్ పెట్రోల్ బంకును ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైసీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గాలివీటి. విజయభాస్కర్ రెడ్డి, ప్రస్తుత ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి రాజంపేట నియోజకవర్గ నాయకుడు గాలివీటి విజయసాగర్ రెడ్డి కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గతంలో పెట్రోల్ బంకు లేక చాలా ఇబ్బందులు పడేవారన్నారు డీజిల్ పెట్రోల్ కోసం 20 కిలోమీటర్ల దూరంగా ఉన్న రాయచోటి ప్రాంతానికి వెళ్లే వారన్నారు నేటి తో ఆ సమస్య తీరింది అన్నారు. వాహనదారులకు, ట్రాక్టర్ యజమానులకు, ద్విచక్ర వాహనదారులకు, ఆటో యజమానులకు ఇది మంచి అవకాశం అన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత వాటర్ ప్లాంట్ ఏర్పాటు

వీరబల్లి మే 21, ప్రభాతవార్త



మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాటర్ ప్లాంట్‌ను స్థానిక వైసీపీ నాయకులైన గాలివీటి. వీరనగిరెడ్డి విద్యార్థుల కోసం దాతగా ముందుకు వచ్చి తన సొంతం నిధులతో దాదాపు 3లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్ ను ఆదివారం ఎంపీపీ గాలివీటి రాజేం ద్ర నాథ రెడ్డి, మాజీ ఎంపీపీ గాలి వీటి విజయ భాస్కర్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గ నాయకుడు గాలివేటి. విజయ సాగర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల కోసం వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసినందుకు అభినందించారు.

## టెక్నాలజీ సృష్టికర్త రాజీవ్‌గాంధీ

రాయచోటి మే 21, ప్రభాతవార్త



ఇవాళ దేశంలో టెక్నాలజి పెద్ద ఎత్తున సాంకేతిక విప్లవం వచ్చింది అంటే,, నాడు రాజీవ్ గాంధీ వేసినటువంటి మార్గం అని కాంగ్రెస్ పార్టీ రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్ అల్లా బకాష్ సిఎల్పి అన్నారు.. ఆదివారం ఆయన తన కార్యాలయంలో రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతను భారత ఎన్నికల్లో భాగస్వామ్యం చేసి పరిపాలనలో యువత ఉండాలని 18 సంవత్సరాల వయసు కలిగిన వారందరికీ ఓటు హక్కు కల్పించిన దూర దృష్టి కలిగిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.స్థానిక ఎన్నికల్లో మహిళలకు నాయకత్వం కల్పించి మహిళా రిజర్వేషన్ తీసుకొచ్చినటువంటి గొప్ప సంస్కరణ వేత్త,దేశాన్ని ముందుచూపు తో రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ మన భారతదేశానికి ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది ఆయన మన దేశానికి చేసిన సేవలు మరవలేని పంచాయతీ రాజ్ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు . మన దేశంలో ఐటి రంగాన్ని తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీ నేనని. వారి కుటుంబం ఎన్ని హింసలు పెట్టిన ఇప్పటికీ మన భారతదేశానికి ఎన్నో సేవలు అందిస్తున్న కుటుంబం ఇందిరాగాంధీ కుటుంబాన్ని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు మన దేశానికి రాహుల్ గాంధీ ఎంతో అవసరం అని ఆయన పేర్కొన్నారు. 2024 లో రాహుల్ గాంధీ ప్రధాన కావాలని ఆయన ప్రధాని అయితే రాష్ట్రం బాగుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సి సి డెలికేట్ ఎస్ఎండి గౌస్, , ఏపీ సి సి మైనార్టీ వైస్ చైర్మన్ రఫిక్,జిల్లా జనరల్ సెక్రెటరీ ఖదీర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు చెన్నకృష్ణ, రామాపురం మండల అధ్యక్షుడు మైసూరా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, దినకర్, నరేష్, వెంకి ,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

## అందుబాటులోకి శ్రీ పుష్పాచలేశ్వర దేవస్థానం

ఖాజీపేట మే 21, ప్రభాతవార్త



శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ఆధ్వర్యంలో శ్రీ పుష్పా చలేశ్వర దేవస్థానం (నడిగట్టు దేవాలయం) లో గతంలో దుండగలు పెద్ద ఎత్తున గుంతలు తోవ్విన వాటిని పూడ్చి, భక్తులకి దేవాలయం అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ప్రతినెల మాస శివరాత్రికి మాస శివరాత్రి సంబరాలు నిర్వహించడం జరుగుతుంది. దేవాలయల అభివృద్ధి కొరకు పాటు పడుతున్న శ్రీరామరాజ్యం హిందూత్వ చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అంబాబత్తుల అండ కొండ రాముడు, అశ్విని, కిషోర్ యాదవ్, అబ్బాయిగారి వెంకట సాయి, జింకా శశికాంత్, విగ్నేష్, సోమశేఖర్, రాజశేఖర్, బాలస్వామి పాల్గొన్నారు.

## వినియోగదారుల ఫోరం సంచలన తీర్పు

ప్రొద్దుటూరు మే 21, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో క్లాసిక్ మొబైల్ నిర్వాహకులకు కడప జిల్లా లోని వినియోగదారుల ఫోరం మొట్టికాయలు వేసినట్లు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కరుణాకర్ యాదవ్ తెలిపారు. తను కొన్న మొబైల్ నాణ్యత లోపం కారణంగా వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించి, 2019 వ సంవత్సరంలో ఫిర్యాదు చేయగా కరోనా కారణంగా 2023 మే నెలలో కరుణాకర్ యాదవ్ తన వాదనలతో ఏకీభవించి, వినియోగదారుల ఫోరమ్ కఠినమైన తీర్పును వెలువరించినట్లు తెలిపారు. ఈ తీర్పు లో 8990 రూపాయల ఖరీదైన మొబైల్ మరియు,2019 నుండి 2023 మే జడ్జిమెంట్ ఇచ్చిన నాటికి అనగా 8990 రూపాయలకు 6%వడ్డీ, మానసిక మనోవేదనకు 1000/-రూపాయలు, ఖర్చులు కొరకు 500/- రూపాయలు ప్రకారం మొత్తం 45 రోజుల్లో ఫిర్యాదుదారుడు కరుణాకర్ యాదవ్ కు చెల్లించాలని వినియోగదారుల ఫోరం తీర్పును వెలువరించిందిదని పేర్కొన్నారు. వస్తువు కొన్నప్పుడు రిసిప్ట్ తీసుకోవాలని, నాణ్యత లోపం ఉంటే జిల్లా వినియోగ దారుల ఫోరంలో ఫిర్యాదు చేయాలని తెలిపారు. పిర్యాదు చేయడం తెలియక పోతే తమను సంప్రదిస్తే పూర్తి స్థాయిలో ఎటువంటి రుసుము చార్జీలు తీసు కోకుండా పూర్తిగా ఉచితంగా వినియోగదారుల ఫోరంలో పిర్యాదు చేసి, ఫిర్యాదుదారులకు న్యాయ జరిగే వరకు అండగా ఉంటామని ఆయన తెలి పారు.

## మరోసారి అధికారమిస్తే పూర్తి స్థాయిలో అభివృద్ధి

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు మే 21, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రజలు ఇప్పటికే తనను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నేపథ్యంలో కొంతమేరకు అభివృద్ధి పనులు ప్రారంభించామని మరోసారి తిరిగి అధికారమిస్తే ప్రొద్దుటూరు స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం స్థానిక అనిబిసెంట్ హై స్కూల్ లో 233 కోట్లతో నూతన త్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటు మురుగునీటి ప్రధాన కాలువల ఆధునీకరణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 70 ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన త్రాగునీటి పైపులైన్లను మార్చక పోవడం వల్ల ప్రజలకు అనారోగ్య పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. దోమల నివారణ కోసం పట్టణం లోని ఐదు ప్రధాన మురికినీటి కాలువల ఆధునీకరణ పనులకు భూమి పూజ చేశామన్నారు గత 30 ఏళ్లుగా ప్రొద్దుటూరు అభివృద్ధి కుంటు పడిందని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలి పించి అభివృద్ధి చేసే అవకాశం ఇచ్చారని మరోసారి అధికారం ఇస్తే ప్రొద్దు టూరు నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పబ్లిక్ హెల్త్ శాఖ సూపరెంటెంట్ ఇంజనీర్ శ్రీనాథరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెన్నకేశవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ పివి రమణయ్య, మున్సిపల్ ఇంజనీర్ సాయి కృష్ణ రాష్ట్ర ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ, కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పిట్టా బాలాజీ, ఇర్ఫాన్ భాష, కమాల్ భాష, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌ది పెయిడ్ పాదయాత్ర

### వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి

ప్రొద్దుటూరు మే 21, ప్రభాతవార్త



రాష్ట్రంలో యువ గళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర పెయిడ్ పాద యాత్ర అని వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి అభిప్రాయపడ్డారు ఆదివారం స్థానిక అనిపిస్తే హై స్కూల్ మైదానం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర త్వరలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో ప్రతి నియోజక వర్గంలో పాదయాత్రకు 30 లక్షలు ఖర్చు చేయవలసి ఉండగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇప్పటికే 7మంది నాయకులు క్రికెటర్ రేసులో ఉన్నారని లోకేష్ పాదయాత్రకు ఎవరు ఖర్చు పెట్టాలో అర్థంకాని సమస్యగా మిగిలిందని విమర్శించారు. ప్రజా మద్దతు లేని లోకేష్ పాదయాత్ర పెయిడ్ పాదయాత్రగా ఆయన అభివర్ణించారు. కొంతమంది జనాలకు డబ్బులు ఇచ్చి పాదయాత్రకు రప్పించుకోవాల్సిన దుస్థితి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రకు వచ్చిందని ఎద్దేవా చేశారు. ఈ పాదయాత్ర 30 లక్షలు చెల్లించి ప్రవీణ్ కుమార్ రెడ్డి టికెట్స్ లో ముందున్నారని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు సుబ్బరాయుడు పాల్గొన్నారు

## పాలిసెట్ ఫలితాలలో జెవివి విద్యార్థుల ప్రభంజనం


ప్రొద్దుటూరు అర్బన్ మే 21, ప్రభాతవార్త



మే 20 న విడుదలైన పాలిసెట్ 2కె23 ఫలితాలలో జనవిజ్ఞాన వేదిక వారు అందించిన ఉచిత కోచింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారని జెవివి పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డా. శివారెడ్డి, సునీత తెలిపారు. ఈ ఫలితాలలో తమ విద్యార్థులు మహీధర్ రెడ్డి 507వ ర్యాంకు, పవన్ సాయి 600వ ర్యాంకు, కులా యమ్మ 1087 వ ర్యాంకు, మేఘన 3109వ ర్యాంకు, షేక్ మొహమ్మద్ అద్నాన్ 3608వ ర్యాంకు, ధనుంజయ్ 5471 వ ర్యాంకు,అక్షయ 7568 వ ర్యాంకు, సునయన 9918 వ ర్యాంకు తో పాటు మిగిలిన విద్యార్థులు కూడా ఉత్తమ ర్యాంకులు సాధించారని వివరించారు. ఆదివారం ప్రతిభ కనబరచిన విద్యార్థు లను వీరితో పాటు జెవివి కమిటీ సభ్యులు అభినందించారు. ప్రతి సంవత్సరం ఈ పాలిసెట్ కోచింగ్ అనేది కొనసాగుతుందని విద్యార్థులు దీనిని సద్విని యోగం చేసుకోవాలని జెవివి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా ఆరోగ్య విభాగం కన్వీనర్ డా. చక్రధర్, ప్రధాన కార్యదర్శి సునీత, జెవివి నాయకులు మాబు వల్లి, మహిత,సింధూరి,మహీధర్, అక్షయ, అద్నాన్, మేఘన, కులాయమ్మ, పవన్ సాయి, వెంకట వర్షిణి, అబ్దుల్ అజీజ్, సునయన, సన సుహానా పాల్గొన్నారు.


## అన్నదానం మహా పుణ్యదానం

కడప వైద్యవిభాగం, మే 21, ప్రభాతవార్త:



కడప నగరానికి చెందిన కడప సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య తల్లి కొండా సుబ్బమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ వద్ద ఉన్న ప్రేమాలయ నిరాశల వసతి గృహం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి వీఎస్ అమీర్‌బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా సుబ్బయ్య తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిరాశ్రులకు ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతో విశేషమని ఆయన కొనియాడారు. జన్మనిచ్చిన తల్లిని ఎవరు మరవకూడదని వారి జయంతి వర్ధంతిని గుర్తు చేసుకుంటూ తమకు తోచిన విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కత్తి రవీంద్ర, కడప సిటీ యువజన అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ రాయల్ కరీముల్లా, కత్తి వెంకట రమణ రాజశేఖర్, రియాజ్ పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు సాయంపై కృతజ్ఞతలు తెలిపిన పీఠాధిపతి



కడప వైద్యవిభాగం, మే 21, ప్రభాతవార్త: హజ్ యాత్ర అదును సాయంపై పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ బాషా ఖాద్రి కృతజ్ఞతలు తెలిపారు. కడప రవీంద్రనగర్‌లో హజార హసీద్ వద్ద వెలసి ఉన్న దర్గా హజరత్ గౌస్ శరమద్ ఖాద్రి రహమతుల్లా కడప రవీంద్రనగర్ పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ బాసా ఖాద్రి హజ్ యాత్రలకు ఏపీ ప్రజల తరుపున మరీ దర్గా తరుపున శుభాకాంక్షలు తెలిపారు. మన ఏపీ రాష్ట్ర సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషాకు హజ్ కమిటీ ఛైర్మన్ గౌస్‌లాజం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరా భవన్‌లో రాజీవ్ గాంధీ వర్ధంతి

### యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదానం



కడప వైద్యవిభాగం, మే 21, ప్రభాతవార్త:

మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని కడప ఇందిరా భవన్‌లో ఆదివారం కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్‌కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో యువత రక్తదానం చేశారు. ముఖ్య అతిథిగా మాజీ రాజ్య సభ సభ్యులు రాష్ట్ర మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో కృషి చేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం రక్త దానం చేసిన యువతకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి భోగా పార్వ తమ్మ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి జకరయ్య, సత్తార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, యూత్ కాంగ్రెస్ ప్రొద్దు టూరు అధ్యక్షుడు వంశీ యాదవ్, నాయకులు ప్రసాద్ గౌడ్, చార్లెస్, కోవరి శ్రీనివాసులు, కృష్ణవేణి, చక్రవర్తి, ప్రభుకుమార్, ఓబులేసు, రాజకుమార్, నరసింహారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న పాల్గొన్నారు.

## రిలే నిరాహారదీక్ష గోడపత్రాలు ఆవిష్కరణ

రాయచోటి మే 21, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఈనెల 22 నుండి తలపెట్టిన రిలే నిరాహార దీక్షకు సంబంధించి గోడపత్రాలను ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించిన ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## ఘనంగా ఉరుసు మహోత్సవం..

కడప వైద్యవిభాగం, మే 21, ప్రభాతవార్త:



శ్రీశ్రీ హజరత్ ఖ్వాజా సయ్యద్ షా అబ్దుల్ ఖాదర్ హుసేని చిష్టివుల్ ఖాదరి రహమతుల్లా అలై ఉరుఫ్ భంగ్యేషా వలీ ఆధ్వర్యంలో ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. హిందూ, మహ్మదీయ సోదరులు కడప గండి వాటర్ వర్క్స్ వద్ద ఉత్తర దిశన ఏటి గడ్డపైన ఉండే శ్రీ భంగ్యేషా వలీ దర్గా షరీఫ్ చాలా పురాతనమైనది. ఇక్కడ భక్తులు కోరిన కోర్కెలు నెరవతాయని పెద్ద దర్గా సజ్జాద్ నషీన్ హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరీపుల్లా మొహమ్మద్ హుసేని వారి ఇంటి నుంచి గంధం పకీర్లతో గండి గ్రామం నందు ఊరేగింపుగా దర్గా చేరింది. పీఠాధిపతి చదివింపులు ఇచ్చారు. అనంతరం ప్రసాద వితరణ, అన్నదానం గొప్ప ఖవ్వాలి జరిగింది.

## అన్నమయ్య డ్యాం బాధితులకు అన్యాయం

### జనసేన పార్టీ రాజంపేట యువ నాయకులు దినేష్

అన్నమయ్య డ్యాం బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు దినేష్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు మోకాలు అడ్డే విధంగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు అన్నమయ్య డ్యాం వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక నెలలో పక్కా గృహాలు నిర్మాణం చేపడతామని అధికారులు ప్రకటించారని, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చి ఆదుకోవాలని రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు అతికారి దినేష్ తెలియజేశారు మా రాష్ట్ర నాయకులు పవన్ కళ్యాణ్ ప్రభుత్వానికి నెలలోపల అన్నమయ్య డ్యామ్ నిర్వాసిత కుటుంబాలకు ఆదుకోవాలని ట్విట్ చేశారని బాధిత కుటుంబాలకు అన్ని మౌలిక వసతులు సమకూర్చి త్రాగునీటి సమస్య రహదారులు, విద్యుత్ దీపాలు అన్ని సమకూర్చాలని, రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు అతి కారి దినేష్ అధికారులను కోరారు.

## కోరుకున్నప్పుడే సంతానం

ప్రస్తుతం చాలా మంది ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాల వేటలో పడి 30 దాటిన తరువాతే పెళ్లికి సిద్ధపడుతున్నారు. భార్య ఒక షిఫ్టులో, భర్త మరో షిఫ్టులో పని చేస్తుండటం వల్ల కనీస దాంపత్యానికి నోచుకోలేక పోతున్నారు. యుక్తవయసు దాటిన తర్వాత వివాహం చేసుకోవడంతో పాటు కెరీర్ ధ్యాసలో పడి చాలా మంది పిల్లలను వాయిదా వేసుకుంటున్నారు. ఒక వయసు దాటిన తర్వాత పిల్లల కోసం ప్రయత్నించినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో చాలా మంది ముందే జాగ్రత్తపడుతున్నారు. భార్య అండాలతో పాటు, భర్త వీర్యకణాలను సేకరించి భద్రపరుచుకునే వెలుసుబాటు అందుబాటులోకి వచ్చింది. యుక్తవయసు లోనే తమ అండాలను సేకరించి భద్రపరుచుకుంటున్న వారి సంఖ్య ఇటీవల క్రమంగా పెరుగుతుండటంతో ప్రస్తుతం నగరంలో ఈ బ్యాంకుల సంఖ్య పెరుగుతోంది. నగరంలో ఉన్న ఇన్‌ఫెర్టిలిటీ సెంటర్లు చాలా వరకు ఈ క్రయోప్రిజర్వేషన్ బ్యాంకులను ఏర్పాటు చేసుకుంటు న్నారు. ఒత్తిడి, నియమాలు లేని ఆహారపు అలవాట్లు స్త్రీ, పురుషుల హార్మోన్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పెళ్ల యిన నాలుగయిదేళ్లకు కూడా పిల్లలు పుట్టక పోవడంతో సంతాన సాఫల్యకేంద్రాలకు పరుగులు తీస్తున్నారు.

## ఎక్కడెక్కడ నుంచో రెక్కలు కట్టుకుని




ఒంటికాలుపై తపస్సు చేసే కొంగలు.. వంపు తిరిగిన పొడవాటి మెడ, ఎర్రని ముక్కుతో కనువిందు చేసే ఫ్లెమింగోలు.. ఒకటా.. రెండా.. 152 రకాల పక్షులు విడిది కోసం పులి కాట్ సర స్సుకు చేరు కుంటాయి. నేలపట్టు, వెదురుపట్టు ప్రాంతాల్లో వీటి కిలకిలారావాలు వినిపిస్తుంటాయి. విదేశాల నుంచి గగన మార్గంలో విచ్చేస్తాయి. నెల్లూరు జిల్లాలోని పులికాట్ సరస్సు ఆంధ్ర, తమిళనాడు సరిహద్దుల్లో 600 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఈ ఉప్పునీటి సరస్సు విదేశీ పక్షులకు ఆలవాలంగా మారిపోతుంది. దక్షిణ అమెరికా, ఐరోపా ఖండాల్లోని పలు ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తాయి. పులికాట్ సరస్సుతో పాటు సమీపంలోని నేలపట్టు, వెదురుపట్టులో హాయిగా సేద తీరుతాయి. గూళ్లు కట్టి, గుడ్లు పెట్టి, వాటిని పొదిగి తర్వాత పిల్లలతో కలిసి స్వస్థలాలకు ఎగిరిపోతాయి. విదేశీ పక్షుల రాకతో ఈ ప్రాంతమంతా సందడి సందడిగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల ఉంచి కూడా పర్యాటకులు వస్తుంటారు. శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించవచ్చు. సూళ్లూరుపేటలో చెంగాళమ్మ ఆలయం ఎంతో ప్రసిద్ధి పొందిన ప్రదేశం. ఈ ఆలయానికి తలుపులు ఉండవ్వ. ఎప్పుడైనా దర్శనం చేసుకోవచ్చు. సూళ్లూరుపేటకు మూడు కిలోమీటర్ల దూరంలో మన్నారు పోలూరులో అలఘమన్నారు కృష్ణస్వామి ఆలయం ఉంది.




భూటాన్ కొండల్లో నెలకొన్న చిన్న దేశం. జనాభా ఎనిమిది లక్షలు. ఇక్కడ ఊరూరా బుద్ధిజం ఆనవాళ్లే! నదీతీరంలో, కొండ వాలులో.. ఎక్కడ చూసినా బౌద్ధ మఠాలే కనిపిస్తాయి. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో భూటానీయులు చాలా వెనుకబడి ఉన్నారు. ఆ దేశంలో టివి 1999లో మొదలయ్యింది. కానీ పర్యావరణాన్ని పరిరక్షించడంలో వాళ్లు అందరికన్నా ముందున్నారు. బౌద్ధపదంలో నడిచే భూటాన్‌లో గాలి స్వచ్ఛం, నీరు స్వచ్ఛం, భూమి స్వచ్ఛం. ఆ భూమిలో పండే ఆహార ధాన్యాలు కూడా స్వచ్ఛం.

ఆ దేశంలో సాగుబడి నూటికి నూరు శాతం సే ంద్రియ బాటలో సాగుతోంది. భూమి, నీరు కలుషితం కానంత వరకు ఏ దేశవాసులైనా హ్యాపీగా ఉండవచ్చునని అంటారు భూటానీయులు. ప్రపంచంలో సంతోష కరమైన దేశాల్లో ఒకటిగా భూటాన్ గుర్తి ంపు పొందింది. సముద్ర మట్టానికి 7,500 అడుగుల ఎత్తులో ఉండే భూటాన్‌లో హిమాలయాల సోయగాలు, కొండలు, కోనలు చెప్పుకుంటూ పోతే.. ఎన్నో అకర్షణలు. భూటాన్ రాజధాని థింపూ. ఈ దేశంలో ఉన్న ఏకైక అంతర్జా తీయ విమానాశ్రయం పారో నగరంలో ఉంటుంది. చుట్టూ కొండలు, గుట్టలతో ఉండే పారో విమానాశ్రయంలో దిగగానే మంచుతెరలు స్వాగతం పలుకుతాయి. ఆ తెరల చాటు నుంచి ఆకాశాన్నంటే పర్వతాలు కనిపిస్తాయి.



కొండల నడుమ ఉన్న లోయలో పారే పారో నది, తీరం వెంట విస్తరించిన జనావాసాలు, బౌద్ధారామాలు, చూడటానికి రెండు కళ్లూ చాలవ్వ. పారోలో నేషనల్ మ్యూజియం, పురాతన కట్టడాలు ఉన్నాయి. థింపూలో భారతీయ వంటకాలు దొరుకుతాయి. ఇక్కడి ఆర్గానిక్ ఫుడ్ అందుబాటు ధరల్లోనే లభిస్తుంది.

51.5 మీటర్ల బుద్ధుడి కాంస్య విగ్రహం థింపూలో ప్రధాన ఆకర్షణ. టాంగో, చెరి మఠాలు, డోకులా పాస్, పునాఖా ఇవన్నీ థింపూ నుంచి 50 - 80 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. పునాఖాలో బూటాన్ జానపద వైభవం కనిపిస్తుంది. ఇది ఒకప్పుడు భూటాన్ రాజధాని. ఇక్కడికి వచ్చే చాలా మంది తిరుగు ప్రయాణంలో టైగర్ నెస్ట్ సందర్శిస్తారు. థింపూ నుంచి దాదాపు 23 కిలోమీటర్ల దూరంలో ఉండే డోకులా పాస్.. సముద్రమట్టానికి 10,300 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఇక్కడ ప్రధాన ఆకర్షణ ఒకే చోట నిర్మించిన 108 స్మారక స్థూపాలు. 2003లో తిరుగుబాటు దారుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల త్యాగానికి గుర్తుగా వీటిని నిర్మించారు. ఇక్కడి రాయల్ బొటానికల్ గార్డెన్‌లో అరుదైన పుష్పాలు, ఫలాలు చూడవచ్చు.

కోల్‌కతా, ఢిల్లీ నుంచి పారోకు విమాన సర్వీసులు ఉన్నాయి. భూటాన్‌కు రోడ్డు మార్గంలో కోల్‌కతా చేరుకుని, నగరం లోని సిల్దా రైల్వే స్టేషన్‌లో కాంచన్‌కన్యా ఎక్స్‌ప్రెస్‌లో హాసి మారా చేరుకోవాలి. హాసిమారా నుంచి 13 కిలోమీటర్ల దూరంలో ఇం డో - భూటాన్ సరిహద్దు ఉం టుంది. అక్కడి నుండి ట్యాక్సీలో నార్గేలామ్ గ్రామం చేరుకోవచ్చు. అక్కడి నుంచి పారో, థింపూ నగరాలకు బస్సులు అందుబాటులో ఉంటాయి. భూటాన్ సందర్శనకు ప్రైవేట్ టూర్ ఆపరేటర్లు మూడు రోజుల నుంచి వారం రోజుల నిడివి ఉన్న ప్యాకేజీలు (ఒక్కొక్కరికి)రూ.17,000 నుండి రూ.75,000 వరకు ఉంటాయి. వేసవి సీజన్‌లో భారతీయ రైల్వే ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తుంది.

## రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించండి

తహసీల్దార్ భీమేశ్వరరావు



తంబళ్లపల్లె, మే 21, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని రెవెన్యూ సమస్యలపై ఎప్పటికప్పుడు అధికారులు దృష్టి సారించాలని తహసీల్దార్ భీమేశ్వర రావు ఆదేశించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కన్నెమడుగు, ఎర్రసానిపల్లె, పంచాలమర్రి, కోటకొండ పంచాయతీలలో పూర్తయిందని మండలంలోని సర్వేయర్లు ముమ్మరంగా సర్వే చేపట్టినట్లు చెప్పారు. రీ సర్వేలో వచ్చే సమస్యలు అక్కడికక్కడే పరిష్కారానికి చొరవ చూపుతున్నట్లు తెలిపారు. జగనన్న లేఔట్లలో ఇళ్ల పట్టాల పంపిణీ జరిగి జగనన్న కాలనీల నిర్మానాలు శరవేగంగా జరుగుతున్నాయని ఇంకా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీకి సర్వేలు ముమ్మరం చేసినట్లు చెప్పారు. లేఅవుట్లలో లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అదే విధంగా మండలంలోని రైతులకు సంబంధించి రెవెన్యూ పరమైన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అదికారులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ముఖ్యంగా జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు చెప్పుకొచ్చారు. ఆయన వెంట మండల సర్వేయర్ సుబ్రమణ్యం, సచివాలయ సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## రాజంపేట బీజేపీ పార్లమెంట్ కన్వీనర్గా సాయి లోకేష్



బి.కొత్తకోట, మే 21, ప్రభాతవార్త:

రాజంపేట భారతీయ జనతా పార్టీ పార్లమెంటు కన్వీనర్గా సాయిలోకేష్ను గన్నవరంలో రాష్ట్ర స్థాయి జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు ప్రకటించారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ తనను ఎంపిక చేసిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తనకు అప్పగించిన పార్టీ బాధ్యతలు మనసా వాచా కర్మనా చిత్తశుద్ధితో నిర్వర్తించి భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో అపమర్థ పాలన కొనసాగుతోందని ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలను ఎండగడతామని తెలిపారు. వైసీపీ నెరవేర్చని వాగ్దానాలపై గ్రామ, మండల, నియోజకవర్గం, పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో ప్రజా ఛార్జిషీటలును దాఖలు చేయాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించినట్లు చెప్పారు. అదే విధంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 9 సంవత్సరాలుగా ఆయన సాధించిన విజయాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ స్థాయి నుంచి ప్రజలకు వివరిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో రాజంపేట పరిధిలో బీజేపీ గెలుపే ధ్యేయంగా ఇందుకు గాను గ్రామ స్థాయి కార్యకర్తల నుంచి నాయకులను కలుపుకొని రాజంపేట పార్లమెంటులో బీజేపీ జెండా రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## శభాష్ నవీన్.. – ప్యాకెట్ మనీతో ప్లాట్ఫాం నిర్మాణం



బి.కొత్తకోట, మే 21, ప్రభాతవార్త:

ఏదైనా ప్రజలకు అందించిన సమస్య ఏర్పడితే దాని పరిష్కారానికి అధికారులకు పలుమార్లు మొత్తుకున్నా పట్టించుకోని నేటి రోజుల్లో ఓ యువకుడు తన సొంత ప్యాకెట్ మనీతో బి.కొత్తకోట నగర పంచాయతీలోని మురికి నీటి కాలువలపై ప్లాట్ఫాం నిర్మాణానికి నడుం బిగించి చిన్న వయసులోనే అందరి మన్ననలు పొందుతున్న నవీన్ అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నాడు. బి.కొత్తకోటకు చెందిన నవీన్(25) స్వతహాగా వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్రెడ్డి వీరాభిమాని. బి.కొత్తకోట నగర పంచాయతీలో పలుచోట్ల మురికి నీటి కాలువలపై ప్లాట్ఫాం లేకపోవడంతో దోమలు ప్రబలి దుర్గంధ భరితంగా తయారై పాదాచారులకు తీవ్ర అసౌకర్యంగా తయారైంది. ఈ సమస్యపై అధికార యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ సమస్యపై యువ కెరటం నవీన్ నిత్యం గమనిస్తూ ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూడకు అనే ఓ కవి చెప్పిన సందేశం అవపోసన చేసుకున్నాడో ఏమో నవీన్ వెంటనే ఎమ్మెల్యే పెద్దిరెడ్డి చేస్తున్న అభివృద్ధి స్ఫూర్తితో తల్లిదండ్రులు తనకు ఇచ్చే ప్యాకెట్ మనీతో బి.కొత్తకోట నగర పంచాయతీలోని మురికి నీటి కాలువలపై ప్లాట్ఫాం నిర్మాణానికి శ్రీకారం చుట్టాడు. నవీన్ చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని వీక్షించిన బి.కొత్తకోట నగర పంచాయతీకి చెందిన పలువురు సీనియర్ సిటిజన్లు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ప్రజలు ఔరా..! చిన్న వయసులోనే నవీన్ చేస్తున్న కార్యక్రమం అందరికీ స్ఫూర్తిదాయకమని ఇలాంటి యువత దేశానికి, రాష్ట్రానికి, తద్వారా జన్మభూమికి చేస్తున్న సేవతో ఆదర్శ ప్రాయుడుగా నిలిచాడని ప్రశంసలతో ముంచెత్తారు.

## బి.కొత్తకోట తహసీల్దార్గా రఫిక్ అహ్మద్



బి.కొత్తకోట, మే 21, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట మండల తహసీల్దారుగా రఫీక్ అహ్మద్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ గతంలో పని చేసిన ధనుంజయులు పీలేరుకు బదిలీ కాగా ఆయన స్థానంలో రఫీ అహ్మద్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉండి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా రైతుల పట్టాదారుపాస్ బుక్కులు, భూ సమస్యలు, విద్యార్థులకు సంబంధించి సర్టిఫికెట్లు, ఇతరత్రా సమస్యలు తమ దృష్టికి తెస్తే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తానని మండలంలోని అధికార యంత్రాంగం, రైతులు, ప్రజలు తమకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ బి.కొత్తకోట మండల అభివృద్ధికి మీకు మా తరుపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

మదనపల్లెక్రైం, మే 21 ప్రభాతవార్త:

పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురిని అరెస్టు చేశారు. మదనపల్లె రూరల్ ఎస్ఐ సుధాకర్ కథనం మేరకు మండలంలోని పుంగనూరు రోడ్డు గ్రీన్ల్యాండ్ డాబా ఎదురుగా యాతాలవంకలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించామన్నారు. పేకాట ఆడుతున్న వారి వద్దనుంచి 20ద్విచక్రవాహనాలు, ఏడుమందిని అరెస్టు చేసి వారి వద్ద రూ.24,350లు వసూలు చేసి సీజ్ చేశామన్నారు.

## చిరుజల్లులతో చల్లబడ్డ మదనపల్లె

ఊపిరి పీల్చుకొన్న పట్టణ ప్రజలు

మదనపల్లె. మే 21 ప్రభాతవార్త :

ఉక్కపోతతో అల్లాడుపోతున్న ప్రజానీకం చిరుజల్లులతో కూడిన వర్షం ఒక్కసారిగా పడడంతో వాతావరణం చల్లబడింది. ఆదివారం సాయంత్రం మదనపల్లె పట్టణంలో చిరుజల్లులతో కూడిన వర్షం, చల్లని గాలులు వీయడం వల్ల పట్టణ ప్రజలు ఉక్కపోత నుంచి ఊపిరిపీల్చుకొన్నారు. ఎండ వేడిమికి అల్లాడిపోతున్న పిల్లలు, వృద్దులు వర్షంతో కాస్త ఊరట చెందారు. గత రెండు నెలలుగా మదనపల్లె పట్టణం ఎండవేడికి తల్లడిల్లుతోంది. వాతావరణంలో చల్లదానానికి పెట్టింది పేరుగా ఉన్న మదనపల్లె ఈ ఏడాది ఎండవేడికి పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జూన్ మొదటివారంలో కేరళా నుంచి రుతుపవణాలు రానున్నట్లు వాతావరణశాఖ వెల్లడించడం జరిగింది. ముందుగానే వర్షం వాతావరణం జిల్లాలోకి ప్రవేశించడం పట్ల మదనపల్లెతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గాల్లో కూడా చల్లదనం ఏర్పడింది.

## అభ్యుదయ రచయితల జిల్లా కార్యవర్గం ఏర్పాటు



మదనపల్లె. మే 21 ప్రభాతవార్త :

అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అన్నమయ్య జిల్లా కార్యవర్గ ఏర్పాటు చేశారు. ఆదివారం బిటి కళాశాలలోని బెసెంట్ హాలులో రచయితల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. జిల్లా అధ్యక్షులుగా పోతబోలు రెడ్డప్ప, గౌరవ అధ్యక్షులుగా జి.శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శిగా కవిత, డి.శ్రీనివాసులు, కోశాధికారిగా ఆర్.ఉమాదేవి, ఉపాధ్యక్షులుగా ఎండపల్లి భారతి, కార్యదర్శులుగా కె.శ్రీనివాసులురెడ్డి, వి.ప్రకాష్, కార్యవర్గసభ్యులుగా టిఎస్ఎ.క్రిష్ణమూర్తి, ఎం.శ్రీనివాసులునాయుడు, ఎం.రాఘవరెడ్డి, మోహన్వల్లి, అంజలిలు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికైన వారు రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్రెడ్డికి అభినందనలు తెలిపారు.

## కర్నాటక మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు



మదనపల్లె. మే 21 ప్రభాతవార్త :

కర్నాటక రాష్టంలో నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రులను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో నాయకులు కలసి అభినందనలు తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి సిద్దరామయ్య కుమారుడు ఎమ్మెల్యే యతి సిద్ధార్థను కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రరాష్టంలో కూడా కాంగ్రెస్పార్టీ బలోపేతానికిచర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహబూబ్పీర్, తిరుపతి బిసిసెల్ ఛైర్మెన్ చిరంజీవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకుడు అనుమానాస్పద మృతి

మదనపల్లెక్రైం, మే 21 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణంలో గుర్తుతెలియని యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. పట్టణంలోని రేస్ బిఈడి కళాశాల సమీపం బిటికళాశాల గ్రౌండులో ఆదివారం ఉదయం గుజిరి సామాగ్రిని ఏరుకోవడానికి ఓ గుర్తు తెలియని యువకుడు గోడదూకి వెళ్ళడం జరిగిందన్నారు. ఈసంఘటనలో అతను అక్కడికక్కడే అనుమానస్పదస్తితిలో చనిపోయి ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి జిల్లా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించామన్నారు. కేసు అనుమానాస్పదస్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేశామని మృతునితో మరొ యవకుడు ఉన్నట్లు గుర్తించి అతని విచారణ చేస్తామని తెలిపారు.

## మదనపల్లెలో జనసేన పార్టీ జెండా ఎగురవేస్తాం

రాజకీయాలను శాసించగల సత్తా పవన్కు ఉంది

జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రందాస్చౌదరి



మదనపల్లె, మే 21 ప్రభాతవార్త :

మదనపల్లెలో రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని జెండాను ఎగురవేస్తామని ఆ పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్చౌదరి తెలిపారు. ఆదివారం చిత్తూరు బస్టాండు జనసేన పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఏ సమావేశానికి, సభలకు వెళ్ళినా తమ నాయకున్ని విమర్శిస్తూ మాట్లాడం సమంజసంగా లేదన్నారు. ప్రస్తుత రాజకీయాలను శాసింగల సత్తా పవన్కు ఉందని అది గుర్తుపెట్టుకొని మాట్లాడాలని తెలిపారు. చంద్రబాబు కన్నా మా నాయకుడు పవన్కళ్యాణ్ను చూస్తేను సిఎంకు భయం పట్టుకుంటున్నట్లు భావించాల్సి వస్తొందన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో పార్టీసత్తా ఏమిటో నిరూపించుకొని మదనపల్లె నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలవడం ఖాయమన్నారు. అప్పుడు మా పార్టీ అధినేత పవన్కళ్యాణ్ పవర్ ఏమిటో అందరికి తెలిసివస్తుందన్నారు. ఈ సమావేవంలో జనసేనపార్టీ నాయకులు జంగాల శివారం, ఆడపా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

రామసముద్రం, మే 21 ప్రభాతవార్తః



రామసముద్రం మండలం మినికి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయ అర్చకులు ఉదయం వేకువజామునే సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి వేద మంత్రాలతో అభిషేకాలు అర్చనలు నిర్వహించి అనంతరం తోమల సేవా, ఉంజల సేవ నిర్వహించి నిత్య హోమం యాగం నిర్వహించారు.అనంతరం మినికి గ్రామ పెద్దలు గ్రామస్తుల సహకారంతో అర్చకులు సంప్రదాయబద్ధంగా వేద మంత్రాలతో శ్రీ దేవి భూదేవి సమ్మేతంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర కళ్యాణో త్సవం కన్నుల పండుగగా జరిగింది.శ్రీవారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు మినికి గ్రామస్తులు మరియు బంధువులతో మండల నల్లముల నుంచి భక్తులు తరలివచ్చారు.

## మహమ్మదాలి హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

పీలేరు, మే 21 ప్రభాతవార్తః



18వ తేదీ సాయంత్రం స్థానిక బాలాజీ టాకీసు రోడ్డులో ఎస్. మహ్మదాలి హత్యచేయబడ్డాడు. మొదటి ముద్దాయి భరత్, రెండవ ముద్దాయి కుమార్లను అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు మహ్మదాలి అన్న కుమారైను భగత్ కొంత కాలంగా తనను ప్రేమించమని లేకుంటే ఆమె బందువులను చంపుతానని బెదిరించారు. అమ్మాయిని చీస్చేసి తనను ప్రేమించమని వేదిస్తూ ఉండగా అందుకు అప్పానా తల్లి షమీం తన ఎదురింటి నందు కాపురం ఉన్న తన సొంత మరిది మహమ్మదాలికి ఫోన్ ఇవ్వగా అందుకు అతను భరత్ను ఫోన్లో మాకుమార్తెను ఎందుకు ప్రేమిస్తున్నాం అని అడుగగా మీ ఇంటి వద్దకు వస్తాను మీఅంతు చూస్తానని సాయంత్రం కూరగాయలు కత్తిరించే కత్తి తీసుకుని భరత్ అతని స్నేహితుడి కుమారుడు యమహా ఎఫ్జడ్ వాహనంలో కేఏ0931 ద్విచక్రవాహ నంలో అమ్మాయి ఇంటి ముందుకెళ్లి భరత్ మహమ్మదాలితో నా ప్రేమ వ్యవహారంలో నీవు ఎందుకు జోక్యం చేసుకుంటున్నావు, నీకు ఎందుకు అని ఆవేశంతో తన వద్ద ఉన్న కత్తితో సదరు మహ్మద్అలీని కుడివైపు వీపు మీద బలంగా పొడిచి రక్తపు మడుగులో సహతప్పి పడిపోగా అప్పుడు అడ్డు వచ్చిన అతని భార్య మరియు అతని తండ్రిపై దాడిచేసి అక్కడి నుంచి కత్తితో పాటు ద్విచక్రవాహనంలో భరత్ అతని స్నేహితుడు కుమర్లు పారిపోయారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ మతిచెందాడు. ఆదివారం సాయంత్రం 5గంటలకు భరత్, కుమార్లను పీలేరులోని చిత్తూరు మార్గంలో రిలయన్సు పెట్రోలుబంకు పక్కన నెట్టి బండకు పోవు కాలిబా ట వద్ద ఉండగా సీఐ మోహన్రెడ్డి, ఎస్సై నరసింహుడు సిబ్బంది కలిసి ముద్దా యిలను పట్టుకొని వారి వద్ద నుంచి ద్విచక్రవాహనం, కత్తిని, సెల్ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. సదరు ముద్దాయిలను చాకచక్యంగా త్వరగా అరెస్టుచేసినం దుకు డీఎస్పీ మహబూబ్బాషా, సీఐ మోహన్రెడ్డి, ఎస్సై నరసింహుడు, సిబ్బందిని అభినందించారు.

## కంగ్రాట్స్ కలీమ్ – మంత్రి పెద్దిరెడ్డి అభినందనలు



వాల్మీకిపురం, మే 21 ప్రభాతవార్తః

రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్గా నియమితులైన వైసీపీ నాయకులు అబ్దుల్ కలీమ్కు రాష్ట్ర అటవీ , విద్యుత్, భూగర్భ వనరుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అభినందనలు తెలిపారు. ఉర్దూ అకాడమి డైరెక్టరుగా నియమించబడిన నేపథ్యంలో అబ్దుల్ కలీమ్ ఆదివారం సదుంలో మంత్రిని కలిసి కతజ్ఞతలు తలెఇపారు. ఈసందర్బంగా మంత్రి మాట్లాడుతూ కంగ్రాట్స్ కలీమ్ అంటూ అభినందించి, సాలువతో సత్కరించారు. రాష్టంలోని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్టంలో ఉర్దూను రెండో అధికార బాషగా అమలు చేస్తోందని, ఉర్దూ సాహిత్యం, బాషాభివద్ధికి ఉర్దూ అకాడమి ఆద్వర్యంలో విస్తత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలన్నారు. వైసీపీ ప్రభుత్వం అటు పాలనలోను, ఇటు సంక్షేమ పథకాల అమలులోను మైనారిటీలు సీఎం జగన్మోహన్రెడ్డికి అండగా ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచి డాక్టర్ హబీబ్బాషా, మాజీ సర్పంచి ఏఎస్ హుమయూన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్సుక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



పీలేరు, మే 21 ప్రభాతవార్తః

స్థానిక ప్రసాద్ ఆసుపత్రి నందు శ్రీవెంకటేశ్వర అరవింద్ ఐ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం ఆదివారం ఏర్పాటుచేయడం జరిగింది. ఈశిబిరానికి 120 మంది కంటి పరీక్షలు చేయడం జరిగింది. వీరిని పరీక్షించి 30 మందికి ఐఓఎల్ అనగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయడానికి ఎంపిక చేసి అరవింద్ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. అలాగే మిగిలిన రోగు లకు పరీక్షించి వారికి కంటి మందులు ఇవ్వడం జరిగింది. ఈమెగా వైద్యశిబిరం లో అరవింద్ హాస్పిటల్ వైద్యసిబ్బంది పీరియడ్ లయన్సుక్లబ్ సభ్యులు సదాశివరెడ్డి, మహేష్, ఈశ్వరరెడ్డి, సుబ్రమణ్యం, సురేంద్రనాథ్రెడ్డి అశోక్ పాల్గొన్నారు.

## పిల్లలు కలగలేదని మహిళ ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, మే 21 ప్రభాతవార్త:



పిల్లలు కలగలేదని ఓ మహిళ శనివారం రాత్రి విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బి.కొత్తకోట మండలం బీరంగి పంచాయితీ వరోల్లపల్లెకు చెందిన నేత్ర(23)కు వివాహమై నాలుగేళ్ళు అయినా పిల్లలు కలగలేదు. దీంతో మనస్థాపంకు గురైన మహిళ శనివారం రాత్రి విషం తాగింది. కుటుంబసభ్యులు గమనించి చికిత్సల నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## వడదెబ్బతో వృద్ధుడు మృతి

నివాళులర్పించిన పలువురు ఆర్యవైశ్య నాయకులు

బద్వేలు అర్బన్, మే 21 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని పోరుమామిళ్ళ రోడ్లో నివాసం ఉండే ఆలంపల్లె రామయ్య (50) వడదెబ్బతో మృతిచెందినట్లు వారి కుటుంబ సభ్యుల సమాచారం. వివరాలలోకి వెళితే... గత కొద్ది రోజుల నుండి అధిక ఎండ తీవ్రత వలన రామయ్య వడదెబ్బకు గురై మృతిచెందినట్లు వారి కుటుంబ సభ్యులు జూటూరు లక్ష్మీనారాయణ తెలియజేశారు. విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య ప్రముఖులు, పొట్టి శ్రీరాములు సర్కిల్ ప్రెసిడెంట్ జూటూరు నాగరాజా, పబ్బతి సురేంద్ర బాబు, చక్రపాణి, సత్యనారాయణ, హజరత్, కొప్పరపు శ్రీనివాసులు, సుబ్బరాజా, పబ్బతి భరత్, ప్రముఖులు రామయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన వడదెబ్బకు గురికాకుండా ఉండవచ్చని పొట్టి శ్రీరాములు సర్కిల్ ప్రెసిడెంట్ నాగరాజా తెలిపారు.

## నేడు నగర పంచాయతీ సాధారణ సమావేశం

జమ్మలమడుగు, మే 21, ప్రభాతవార్త:

జమ్మలమడుగు నగర పంచాయతీ సాధారణ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాలు నందు జరుగుతుందని జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ జి.వెంకట రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఛైర్పర్సన్, వార్డు మెంబర్లు పాల్గొంటారన్నారు.

## గిండి గంగమ్మ తల్లికి దీలు బాణాలు



తంబళ్లపల్లె, మే 21, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీ ఉప్పులూరు వాండ్లపల్లి వద్ద వెలసిన శ్రీగిండి గంగమ్మ తల్లికి ఆదివారం మహిళలు పెద్ద ఎత్తున దీలు బానాలు సమర్పించారు. ఉదయం గిండి గంగమ్మ జాతర సందర్భంగా ఆలయంలో ఆమెకు ప్రత్యేక పూజలతో పాటు అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాల అనంతరం గంగమ్మ తల్లిని పంచాయతీలోని బల్లాపురంపల్లి, కొత్తపల్లి, ఉప్పులూరు వాండ్లపల్లె గ్రామాలలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్క భజనలు, కోలాటాలు, పిల్లనగ్రోవి వాయిద్యాలు, పోతుల రాజు విన్యాసాలు, ప్రత్యేక వాయిద్య బృందాలు, కీలుగుర్రాలతో అలరించారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లి ఆలయాన్ని విద్యుత్తు దీపాలంకరణతో పాటు రాత్రికి చాందినీ బండ్ల మెరవళ్లు, బాణా సంచా పేలుళ్లకు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఈ గంగమ్మ జాతరకు గోపిదిన్నె పంచాయతీలతో పాటు తంబళ్లపల్లె మండలంలోని పలు పంచాయతీల ప్రజలు తరలివచ్చారు.

## దొడ్డిపల్లె పంచాయతీలో బోరు వేసి మోటరు సామగ్రి అందజేత

పీలేరు, మే 21 ప్రభాతవార్తః

కాకులారంపల్లె పంచాయతీ దొడ్డిపల్లె గ్రామం ఇందిరమ్మ కాలనీ లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,బిస్మిల్లా ఆటో యూనియన్ డ్రైవర్సు కాలనీలో రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్రెడ్డి నిధులతో కొత్త బోరు వేయించి వాటికి కావలసిన స్టార్టర్, పైపులు కొత్త మోటరు, తదితర సామగ్రిని ఎంపీపీ సతీష్రెడ్డి పైపులు ఇచ్చి ఆదివారం మోటరు బిగించారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ ఎంపీ మిథున్రెడ్డి గారు, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గారికి కతజ్ఞతలు ఎంపీపీ సతీష్రెడ్డి గారికి దన్యవాదాలు తెలిపారు. ఈకార క్రమంలో బోదేషావలి, నౌలక్, హుస్సేన్, ఇస్మాయిల్, శీను, సర్పంచి హరిణి సురేష్కుమార్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాలి వాన బీభత్సం – భారీగా ఆస్తి నష్టం



కలికిరి, మే 21, ప్రభాతవార్త:

మండలంలో ఆదివారం గాలి, వాన బీభత్సం సృష్టించడంతో మండలంలోని గ్రామాల్లో భారీగా ఆస్తి నష్టం జరిగింది. మండలంలోని పత్తేగడ పంచాయతీ, కొట్టాల గ్రామంలోని జయకుమార్ ఇంటి పై రేకులు కుప్పకూలి ఇంట్లో ఉన్న వడ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. అలాగే వస్తువులు ధ్వంసమయ్యాయి. దీంతో సుమారు రూ.2లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. అదే విధంగా వరికుంట పంచాయతీలో చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. అధికారులు గ్రామాల్లో పర్యటించి ఆస్తి నష్టాన్ని అంచనా వేసి బాధితులను ఆదుకోవాల్సింది వారు కోరుతున్నారు.

## గాలికి పడిన విద్యుత్ స్తంభం

కేవి.పల్లె, మే 21 ప్రభాతవార్తః 6



మండలంలోని గ్యారంపల్లె గ్రామ పంచాయతీలోని ఏపీఆర్జేసీ కళాశాల రోడ్డులో వర్షం గాలికి పడిపోయిన విద్యుత్స్తంభంకు తక్షణ చర్యల్లో భాగంగా సచివాలయ లైన్మెన్ అక్బర్ సలీం వెంటనే మరమ్మతులు చేయించారు.

## రామసముద్రంలో ఉరుములు వడగండ్లతో కూడిన భారీ వర్షం

రామసముద్రం, మే 21 ప్రభాతవార్తః



రామసముద్రం మండలంలో ఆదివారం ఉరుములు మెరుపులు వడగండ్లతో కూడిన ఓ భారీ వర్షం కురిసింది.గత వారం నుంచి 42/ 43 డిగ్రీలతో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరిగిపోవడంతో ప్రజలు రైతుల ఇళ్లకే పరిమితమయ్యారు.ఆదివారం మధ్యాహ్నం వర్షం ఉరుములు మెరుపులు వడగండ్లతో వర్షం కురిసింది.రైతుల పండించిన పంటల పరిస్థితి సోమవారం అధికారులు పరిశీలించాల్సి ఉంది.

## చిన్న వయసులోనే కానరాని లోకాలకు

దీక్షిత్ కుమార్కు పలువురి నివాళులు



బద్వేలు అర్బన్, మే 21 ప్రభాతవార్త :

అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్-కువైట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుగు ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాజంపేట సరస్వతీపురంకు చెందిన కీ॥శే॥ యల్లరాతి దీక్షిత్ కుమార్ గత నెలలో అకస్మాత్తుగా మృతిచెందడం పట్ల దీక్షిత్ కుమార్ జ్ఞాపకార్థం పురస్కరించుకొని బాలుని తల్లిదండ్రులు యల్లరాతి రమేష్, సుకణ్య కుటుంబ సభ్యుల సహకారంతో బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్ వద్ద మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని శ్రీ శ్రీనివాస హాస్పిటల్ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డా॥ వెంకట సందీప్ యాదవ్, యాదవ సంఘం నియోజకవర్గ మాజీ అధ్యక్షులు రామనబోయిన శ్రీనివాసులు యాదవ్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, బీసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పూనిపర్తి అనిల్ కుమార్ రాజు, డీలర్స్ అసోషియేషన్ అధ్యక్షులు బాసికాల నారాయణ చేతుల మీదుగా మజ్జిగ వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ముందుకు కీ॥శే॥ యల్లరాతి దీక్షిత్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, బాలుని పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు అనేక రాష్ట్రాలలో నిరంతరాయంగా పేద ప్రజలకు చేయూతనందిస్తున్న అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్-కువైట్ అధ్యక్షులు పెరుగు ప్రభాకర్ యాదవ్ సహృదయంతో ముందుకొచ్చి దీక్షిత్ కుమార్ జ్ఞాపకార్థంగా మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తులసి సుధాకర్, ఉరిమి నాగేంద్ర, కనమర్లపూటి నాగేంద్ర, వల్లంకొండు అనీత్, పెసల సుధాకర్, సుబ్రమణ్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ముగ్గురు గంజాయి విక్రయదారులు అరెస్ట్

– 24 కేజీల గంజాయి స్వాధీనం



కడప క్రైం, మే 21, ప్రభాతవార్త:

కడప తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో రాబడిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎండీ షరీఫ్ పర్యవేక్షణలో రైడ్ నిర్వహించి ముగ్గురు గంజాయి విక్రయదారులను అరెస్టు చేసినట్లు తాలూకా ఇన్స్పెక్టర్ కె.ఉలసయ్య తెలిపారు. ఆయన వివరాల మేరకు కడప నగరం రామరాజుపల్లెకు చెందిన శ్రీరామ్ నరసింహులు, సిద్దవటం గ్రామం, గాంధీ వీధికి చెందిన కోటపాటి ప్రేమ్‌కుమార్, సిద్ధవటం మండలం కొత్తమాధవరం స్టేట్‌బ్యాంక్ వీధికి చెందిన కందుల సాయినాథ్ అలియాస్ సాయిలు గంజాయి విక్రయిస్తుండడంతో అరెస్టు చేసి వారి వద్ద నుంచి 24 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. యువతను గంజాయి మత్తుకు బానిసను చేస్తూ వారిని చెడుదారి పట్టిస్తూ గంజాయి స్మగ్లర్లు మరియు గంజాయి అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, తాహిర్ హుసేన్, వారి సిబ్బంది వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, కానిస్టేబుళ్ల కిరణ్‌కుమార్, నాయక్, ప్రసన్న కుమార్, పుల్లయ్య, మరియు శ్రీనివాసులును కడప జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఐపీఎస్ కడప ఎస్‌డీపీవో ఎండీ షరీఫ్ అభినందించడం జరిగింది.

## పిడుగుపడి ఎద్దు మృతి

కొండాపురం, మే 21, ప్రభాతవార్త ః



పిడుగుపడి ఎద్దు మృతిచెందిన సంఘటన ఆదివారం కొండాపురం మండలంలోని సిరిగేపల్లెలో చోటు చేసుకుంది. గ్రామ వాలంటీరు నీలకంఠేశ్వర్‌రెడ్డి వివరాల మేరకు ఆదివారం సాయంత్రం పెద్దఎత్తున గాలి, వాన, ఉరుములు, మెరుపులు రావడంతో సిరిగేపల్లె గ్రామానికి చెందిన రైతు నల్లపురెడ్డి వెంకటశివారెడ్డి తన ఇంటి ఆవరణలో కట్టివేసిన ఎద్దుమీద పిడుగుపడడంతో అక్కడికక్కడే మృతిచెందిందని తెలిపారు. ఎద్దు మృతి చెందడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఎద్దు విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆర్థికసాయం చేసి రైతును ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## గంగమ్మ ఆలయానికి వేలాదిగా తరలిన భక్తులు

– జాతరను తలపించిన గంగమ్మ ఆలయం

లక్కిరెడ్డిపల్లె, మే 21, ప్రభాతవార్త:



మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయానికి ఆదివారం వేలాది మంది భక్తులు తరలి రావడంతో జాతరలా మారింది. గంగమ్మ ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. వేలాది మంది భక్తులు ఆలయానికి రావడంతో క్యూలైన్‌లో గంటల కొద్ది వేచి ఉండడంతో ఆలయ ఛైర్మన్ ఆలయ నరసింహారెడ్డి, ఈవో రవీందర్ రాజులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి మొక్కులు ఉన్న భక్తులు బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించారు. ఆలయ ప్రాంగణంలో చెరకుల బండ్లు, శీతల పానీయాల అంగళ్లు, మిఠాయి అంగళ్లు వెలిశాయి. ఆలయ పూజారులైన ఆదిమూలం వంశీయులు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తూ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, ఆలయ సిబ్బంది, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈఓపీఆర్డీ పులివెందులకు బదిలీ

పెండ్లిమర్రి, మే 21, ప్రభాతవార్త:

ప్రభుత్వ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పెండ్లిమర్రి ఈవోపీఆర్డీ కె.విజయభానును క్రమ శిక్షణ చర్యలపై అడ్మినిస్ట్రేటీవ్ గ్రౌండ్స్ కింద పులివెందులకు బదిలీ చేసినట్లు పెండ్లిమర్రి ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఆదేశాల మేరకు ఆమెను బదిలీ చేయడం జరిగిందన్నారు.

## ఎలక్ట్రానిక్ రూపంలో అశ్లీల సమాచారమును ప్రచురించినా నేరమే

బద్వేలు లీగల్, మే 21 ప్రభాతవార్త :

కామోద్రేకము కలిగించునట్టి కామాతురతను ప్రేరేపించునట్టి లేక దానిలో కలిగియున్న లేక నిక్షిప్తమై వున్న విషయములను వినుట వలన, చూచుట వలన వ్యక్తులను భ్రష్టు పట్టించి అవినీతులుగా మార్చు ప్రభావము కలిగినట్టి ఏదేని విషయమును ఎలక్ట్రానిక్ రూపంలో ప్రచురించినా లేక ప్రసారము చేసినా లేదా ప్రచురింపబడుటకు కారణమైన వ్యక్తి సమాచార సాంకేతిక విజ్ఞాన చట్టము 2000 (ది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్-2000) నందలి అమెండ్మెంట్ యాక్ట్-21 సెక్షన్-67 ప్రకారము నేరమే. ఇందుకు ప్రథమ తప్పిదముగా 5 సంవత్సరముల వరకు కఠిన లేదా సాధారణ జైలు శిక్షతోను మరియు ఒక లక్ష రూపాయలు వరకు జరిమానాతోను శిక్ష విధింపబడును. అదే చర్యను మరళా చేసినచో 10 సంవత్సరముల వరకు కఠిన లేక సాధారణ జైలు శిక్ష మరియు 2 లక్షల రూపాయలు వరకు జరిమానాతో కూడా శిక్షింపవచ్చును.యువత ఈ విషయము పట్ల జాగరూకత కలిగి అట్టి వాటికి దూరంగా ఉంటూ అనవసర శిక్షార్హులు కాకుండా ఉండవలెననే సదుద్దేశ్యంతో ఈ చట్టము చేయబడినది.

## వివేకానంద సేవాశ్రమానికి ఫ్రీజర్ బాక్సు వితరణ



కాశినాయన, మే 21 ప్రభాతవార్త :

మండలంలోని ఓబుళాపురం గ్రామ సమీపంలో ఉన్న వివేకానంద ఫౌండేషన్ సంస్థకు మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ కల్లూరి రమణా రెడ్డి (కరెంట్ రమణారెడ్డి) తన దాతృత్వంతో 70 వేల రూపాయలు విలువ గల ఒక బాడీ ఫ్రీజర్ బాక్సును ఆదివారం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడుతూ అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు చేస్తున్న వివేకానంద ఫౌండేషన్ సంస్థకు కల్లూరి రమణారెడ్డి చేయూతనివ్వడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ సంస్థ ద్వారా అనాధలకు, అభాగ్యులకు వివేకానంద ఫౌండేషన్ నిర్వాహకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, రామతులసి చేస్తున్న ప్రశంసనీయం అని, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న సేవాశ్రమమునకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ఆశ్రమంలోని భోజనశాల మరమ్మత్తులకు తమ వంతు సహాయం అందిస్తానని రమణారెడ్డి, సిద్ధమూర్తి, రఘురామిరెడ్డి సంస్థ నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి.బాష, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విందు కార్యక్రమాలకు హాజరైన రమేష్ కుమార్‌రెడ్డి



సంబేపల్లె, మే 21, ప్రభాతవార్త:

మండల పరిధిలో ఆదివారం ఏర్పాటు చేసిన టీడీపీ నాయకుల విందు కార్యక్రమాలకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని శెట్టిపల్లె గ్రామం ఎర్రమొరంపల్లికి చెందిన కొండ్రెడ్డి చిన్నపరెడ్డి ఇచ్చిన విందులో పాల్గొని తెదేపా కార్యకర్త నాగేశ్వర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని స్వగృహం వెళ్లి పరామర్శించి త్వరలో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎర్రమొరంపల్లిలో నెలకొన్న సమస్యల పట్ల స్థానికులతో ఆయన చర్చించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు తెలిపారు. అలాగే నెంబర్ పూలుకుంటకు చెందిన నాగిరెడ్డి, దుద్యాగల గ్రామం కొత్తపురమ్మ దేవాలయం దగ్గర ఇచ్చిన విందు కార్యక్రమాలలో టీడీపీ కార్యకర్తలతో కలిసి ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లు నర్సా రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు చిన్న రెడ్డయ్య యాదవ్, నూరు ఎకరాల రంగారెడ్డి, శివారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, దుద్యాల రమేష్‌రెడ్డి, వీర నాగిరెడ్డి, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ విజయం కోసం పాటుపడాలి



వేంపల్లె, మే 21, ప్రభాతవార్త ః

టీడీపీ విజయం కోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. ఆదివారం సాయంత్రం వైకాపాకు చెందిన దేవస్థాన మాజీ ఛైర్మన్ జయచంద్రారెడ్డితో పాటు హరిజనవాడ, క్రిష్టియన్‌కాలనీలలో ఉన్న దాదాపు 50 కుటుంబాలు టీడీపీలో బీటెక్ రవి సమక్షంలో చేరారు. వారందరికీ బీటెక్ రవి తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని తెలిపారు. వైకాపా పాలన విసుగెత్తడంతో టీడీపీ పట్ల ఆకర్షితులవుతున్నట్లు తెలిపారు. టీడీపీకి వేంపల్లెలో పూర్వ వైభవం తేవడంతో పాటు మెజార్టీ వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఇటీవల కాలంలో లింగాల, తొండూరు మండలాల్లో కూడా స్వచ్ఛందంగా పార్టీలో చేరారన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. వైకాపా పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తల్లిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం దుర్మార్గం అన్నారు. వైకాపాలో కష్టపడిన నాయకులకు గుర్తింపు లేకపోవడంతోనే టీడీపీలో చేరినట్లు దేవస్థాన మాజీ ఛైర్మన్ జయచంద్రారెడ్డి తెలిపారు. భారీ ఎత్తున జనాలు తరలిరావడంతో గాండ్లవీధి కిక్కిరిసింది. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, తెలంగాణ వలి, ఆర్.వి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవితో జీవించే వారి పట్ల ప్రేమ, సంఘీభావం తెలుపుదాం

– డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి



బద్వేలు అర్బన్, మే 21 ప్రభాతవార్త :

హెచ్‌ఐవితో జీవించే వారి పట్ల ప్రేమ, సంఘీభావం తెలుపుదామని బద్వేలు డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల సంస్మరణ దినం సందర్భంగా బద్వేలు డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైద్య సిబ్బంది కొవ్వొత్తుల ర్యాలీ పుర వీదులలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను అందరితో సమానంగా చూడాలని, వారి పట్ల చులకన భావంగా చూసి వారిని బాధకు గురిచేయడం మంచిది కాదన్నారు. హెచ్‌ఐవి రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అనంతరం అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల సంస్మరణ దినం పురస్కరించుకొని ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా॥ జ్యోత్స్న, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్ రావు, ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ పూజలో పాల్గొన్న పలువురు నేతలు

రైల్వేకోడూరు రూరల్, మే 21 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతి పరిధిలో ఉన్న కెసి అగ్రహారంలో ఆదివారం అంకాలమ్మతల్లి జాతరను వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రమణారెడ్డి నిర్వహించిన భోజన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన అతిరథ మహారథులతో పాటు నియోజకవర్గానికి చెందినవారు పార్టీలకతీతంగా ముఖ్యులు పాల్గొన్నారు. ఇందులో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి స్వగ్రామం కావడంతో భారీఎత్తున రాజకీయపార్టీలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, రైల్వేకోడూరు ఉప సర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, గోపి, ఆనాల చెంగల్‌రెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్‌తో పాటు సూరి, యామల రాజా, బుల్లెట్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీకి నివాళులు



ఒంటిమిట్ట మే 21 ప్రబాతవార్త:

మాజీ ప్రదాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్‌నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఒంటిమిట్టలో ఆదివారం రాజంపేట కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి సోమిశెట్టి మనోహర్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అని మనోహర్‌బాబుతెలిపారు. మన దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన వ్యక్తి రాజీవ్‌గాంధీ అన్నారు. గ్రామపంచాయితీ వ్యవస్థను స్థాపించిన మహనీయుడు అన్నరు.దేశం కోసం కుటుంబం ప్రాణాలు త్యాగాలు చేసిన వారన్నారు. 2024 ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రదాని ని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజా, సాయి, శివా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేంపల్లెలో కొవ్వొత్తులతో ర్యాలీ



వేంపల్లె, మే 21, ప్రభాతవార్త ః

అంతర్జాతీయ కొవ్వొత్తుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వేంపల్లెలో ఆదివారం సాయంత్రం ఐసీటీసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై సమాజాన్ని చైతన్యపరిచేందుకు, హెచ్‌ఐవితో మరణించిన వారి ఆత్మశాంతి కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ వైద్యులు జి.మల్లేశ్వరమ్మ, తాజుద్దీన్, స్వాతిసాయి, కౌన్సిలర్లు ఆంజనేయులు సూపర్‌వైజరు వెంకటలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ



వేంపల్లె, మే 21, ప్రభాతవార్త ః

కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ గొప్ప దార్శనికుడు అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. ఆదివారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ ప్రజానీకానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, ఉత్తన్న, అమర్‌నాథ్‌రెడ్డి, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## బయనపల్లె జాతరలో టీడీపీ యువనేత రితీష్ రెడ్డి



బద్వేలు అర్బన్, మే 21 ప్రభాతవార్త :

చాలా సంవత్సరాల తరువాత బయనపల్లె గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జాతర మహోత్సవ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు రితీష్ రెడ్డితో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారికి బయనపల్లె గ్రామ మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి, వార్డు మెంబర్లు మాదు నాగసుబ్బారెడ్డి, గుర్రంపాటి సురేష్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు సాదరంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక విందులో పాల్గొన్నారు.

## 23లోగా పింఛనుదారులు ఈకెవైసి చేయించుకోవాలి

నందలూరు, మే 21 ప్రభాతవార్త



మండలంలో పింఛన్లు పొందుతున్న విశ్రాంత ఉద్యోగులు ఈనెల 23 లోపుల ఈకెవైసి చేయించుకోవాలని సహాయ ఖనిజ అధికారి అమీనుద్దీన్, పింఛను అసో సియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.పిచ చ్చయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పింఛన్లు సక్రమంగా వారి ఖాతాల్లో జమ కావాలంటే తప్పనిసరిగా ఈనెల 23 లోపుల ఈకెవైసి చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కెవి కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు గౌస్‌పీర్, కోశాధికారి చలపతి, పి.సుబ్బరాయుడు, నరసింహులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై కొవ్వొత్తుల ర్యాలీ



దువ్వూరు, మే 21, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇందులో గ్రామ సర్పంచ్ చెంద్రాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఎయిడ్స్‌తో బాదపడుతూ చనిపోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే హెచ్‌ఐవీతో బాధపడే వారి పట్ల ప్రేమ చూపాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఆరోగ్య విస్తరణాధికారి శివరామయ్యలు మాట్లాడుతూ హెచ్‌ఐవీ ఒకరి నుంచి మరొకరికి వస్తుందని,వైరస్ ద్వారా వస్తుందని అలైంగిక సంపర్కం, రక్తమార్పిడి, ఇంజెక్షన్ల వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమన్నారు. సీహెచ్‌వోలు హారతి, పవిత్ర, అనిత కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా ప్రారంభమైన ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు



రాజంపేట అర్బన్, మే 21 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు రాజంపేటలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎన్‌టిఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిఎంసి కళ్యాణమండపంలో వేడుకలను నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు నాటకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. భరతనాట్య ప్రదర్శనతో బాలికలు అభిమానులను అలరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌టిఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు టి.లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ సుధాకర్, టి.సంజీవరావు, బాసినేని వెంకటేశ్వర్లు, సుబ్రమణ్యంనాయుడు, పలువురు కళాకారులు, ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## భారీ గాలివానలతో కూలిన విద్యుత్ స్తంభం

తృటిలో తప్పిన ప్రమాదం

రామాపురం, మే 21, ప్రభాతవార్త ః



మండలంలోని మండలం నల్లగుట్టపల్లి గ్రామం కొత్తపల్లి సమీపంలో ఆదివారం భారీ గాలుల తాటికి స్కీమ్ మోటర్ కి విద్యుత్ వచ్చే విద్యుత్ స్థంభం ట్రాన్స్ఫర్మర్ వేచిన గాలికి నేల మట్టం అయ్యాయి.కొత్తపల్లి గ్రామస్తులు విద్యుత్ అధికారుల తో ఫోన్ చేసి వెంటనే విద్యుత్ సరఫరాని నిలిపివేసి, ఇక్కడ జరిగిన సమస్యకి మరమ్మతులు చేసి గ్రామస్తులకి ఇబ్బంది కలగకుండా చూడవలేనని సమాచారం ఇవ్వగా సంబంధిత అధికారులు వెంటనే మరమ్మ తులు చేపడతామని గ్రామస్తులకు తెలిపారు.

## బయనపల్లెలో వైభవంగా జాతర

జాతరలో పాల్గొన్న పలువురు నాయకులు



బద్వేలు అర్బన్, మే 21 ప్రభాతవార్త :

బద్వేలు మండల పరిధిలోని బయనపల్లె గ్రామంలో ఆదివారం నిర్వహించిన జాతర మహోత్సవ కార్యక్రమం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే పోలేరమ్మ అమ్మవారికి గ్రామంలోని ప్రజలందరూ బోనాలు సమర్పించుకొని పోలేరమ్మ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. చాలా సంవత్సరాల తరువాత బయనపల్లె గ్రామంలో నిర్వహించిన జాతర అంబరాన్నంటేలా గ్రామం అంతా ప్రజలతో కళకళలాడింది. జాతర మహోత్సవంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆహ్వానం మేరకు కడప మేయర్, వైసీపీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, స్టేట్ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి, జడ్పీటీసి వంకెల పోలిరెడ్డి, చిన్న పోలిరెడ్డి, ఏపిఐఐపి డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, బీసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పూనిపర్తి అనిల్ కుమార్‌తో పాటు పలువురు నాయకులు జాతర మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలేరమ్మ జాతర మహోత్సవాన్ని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించడం వలన అమ్మవారి అనుగ్రహంతో సకాలంలో వర్షాలు పడి పాడి పంట అభివృద్ధితో పాటు గ్రామం అంతా సుభిక్షంగా ఉంటుందన్నారు. ప్రజలందరికీ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పలువురు నాయకులకు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక విందు ఏర్పాటుచేసి, అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజు, బంగారు శీనయ్య, పుత్తా శ్రీరాములు, మాజీ ఎంపిపి అంబవరం వెంకటేశ్వర రెడ్డి, రొండా మాధవ రెడ్డి, 35వ వార్డు ఇన్‌ఛార్జ్ బిజ్జం రమణ, 1వ వార్డు ఇన్‌ఛార్జ్ ఆవుల శ్రీనివాసులు, గోపవరం సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మల్లెం కొండేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ గోవిందరెడ్డి, అట్లూరు మండల ఇన్‌ఛార్జ్ మల్లిఖార్జున రెడ్డి, బి.కోడూరు మండల ఇన్‌ఛార్జ్ నరసింహా రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు సాయిదత్తా, గొడుగునూరు ప్రతాప్ పాల్గొన్నారు.

## తాళ్లపాకలో ఘనంగా గంగమ్మ జాతర

జాతరలో పాల్గొన్న మేడా, ఆకేపాటి



రాజంపేట అర్బన్, మే 21 ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపాకలో ఆదివారం గంగమ్మ జాతర ఘనంగా జరిగింది. జాతర నిర్వాహకులు, వైకాపా నేత యోగీశ్వర్‌రెడ్డి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు. గంగమ్మకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఎమ్మెల్యే, జడ్‌పి ఛైర్మన్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చొప్పా ఎల్లారెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

ఓబులవారిపల్లె, మే 21, ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంది సందర్భంగా ఓబులవారిపల్లె చిన్నఓరంపాడు పంచాయతీలో కాంగ్రెస్ నాయకులు బొంగు చెంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడుతూ వారి కుటుంబం ప్రజాసేవకే అంకితమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ నాయుడు, శ్రీనివాసులు, విష్ణువర్ధన్‌రెడ్డి, బాబు, దాసరి సుబ్రమణ్యం, సమతా సైనిక్ దళ్ అధ్యక్షులు చౌడవరం సుబ్బనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మైదుకూరు, మే 21, ప్రభాతవార్త ః



మైదుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో 1982-83వ సంవత్సరంలో పదవతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. సుమారు వందమందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమం ఆదివారం మైదుకూరులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కొందరు అప్పుడు చదువు నేర్పిన గురువులు కూడా పాల్గొన్నారు. గురువులను, గురుపత్నులను ఘనంగా సత్కరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈనాటి తమ స్థితిగతులను పంచుకున్నారు. రోజంతా ఆనందంగా గడిపారు. చదువుకున్న బడిలోనే చదువుల తల్లికి పూజలు చేశారు.అందరు ఒకేరకమైన దుస్తులు ధరించి అబ్బురపరిచారు. తీపి గుర్తులను పదిలపరుచుకుంటూ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎక్కడెక్కడనుంచో వచ్చి బాల్యంలోకి వెళ్లినవారంతా మధురానుభూతులను తీపి గుర్తులను పంచు కున్నారు.ఆనందంతో పాటలు పాడుతూ నాట్యం చేస్తూ ఎంతో సంతోషంగా గడపటం జరిగిందన్నారు. సాయంత్రం ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు.